**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 05.07.2026** **సమయం:19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపటి నుంచి ఇండోనేషియాలో పర్యటిస్తారు.
2. VB-G RAM-G చట్టం-2025 కింద రాష్ట్రాలకు 25 వేల కోట్ల రూపాయలకు పైగా తొలి విడత నిధులను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ విడుదల చేశారు.
3. ప్రభుత్వ ఉద్యోగ సంఘాలతో నిరంతర సంప్రదింపులు నిర్వహించడం వల్ల పరిపాలన మరింత బలోపేతం అవుతుందని, కేంద్ర సిబ్బంది శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.
4. ఈ రాత్రి లండన్‌లోని లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్**లో** జరిగే ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ లో ఇంగ్లాండ్ - ఆస్ట్రేలియాతో తలపడుతుంది.

..........................................................

**PM-JAKARTA**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపటి నుంచి ఇండోనేషియాలో పర్యటిస్తారు. ఈ పర్యటనతో భారత్–ఇండోనేషియా ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం కావడంతో పాటు, పరస్పర సహకారానికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని ఇండోనేషియాలోని భారత రాయబారి సందీప్ చక్రవర్తి తెలిపారు. జకార్తాలో ఆకాశవాణికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, రేపటి నుంచి ఈ నెల 8వ తేదీ వరకు జరిగే మోదీ ఇండోనేషియా పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య - ద్వైపాక్షిక సంబంధాలు మరింత విస్తరించడంతో పాటు, ఆర్థిక భాగస్వామ్యం మరింత బలోపేతమవుతుందని పేర్కొన్నారు.

రెండు దేశాల లక్ష్యాల సాధన కోసం వ్యూహాత్మక సహకారాన్ని మరింత విస్తరించేందుకు కృషి చేస్తున్నాయని చెప్పారు. భారత అవసరాలు, ఇండోనేషియా ఆర్థిక విధానాల మధ్య సమన్వయాన్ని పెంపొందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. భారత్–ఇండోనేషియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం - రక్షణ, భద్రతతో పాటు ఆర్థిక రంగంలోనూ సహకారం వేగంగా విస్తరిస్తోందన్నారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 30 బిలియన్ అమెరికన్ డాలర్లకు పైగా ఉందని, దానిని మరింత పెంచడంపై దృష్టి సారించినట్లు తెలిపారు.

........NSD

**FUR REV SHIVRAJ CHOUHAN-VB GRAM G**

వికసిత్ భారత్–గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్– VB-G RAM-G చట్టం-2025 ఈ నెల మొదటి తేదీ నుంచి విజయవంతంగా అమల్లోకి వచ్చినందుకు - కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రాలకు 25 వేల కోట్ల రూపాయలకు పైగా తొలి విడత నిధులను విడుదల చేసిన మంత్రి, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల గ్రామీణాభివృద్ధి మంత్రులతో కలిసి పథకం అమలుపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రాల వద్ద తగిన నిధులు అందుబాటులో ఉండి, గ్రామీణ కార్మికులకు 15 రోజులలోపు వేతనాలు చెల్లించేలా ఈ నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లలో దేశంలోని 2 లక్షల 86 వేల గ్రామ పంచాయతీలలో 7 లక్షల 50 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు పెట్టి, వికసిత్ భారత్ లక్ష్యాన్ని వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. మొదటి వారంలోనే అనేక గ్రామ పంచాయతీలలో పనులు ప్రారంభమై, లక్షలాది మంది గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పించినట్లు వెల్లడించారు.

బైట్ ..........

.......NSD

## ICMR - MINDS – AWARD

భారత వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్) ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన ఐసీఎంఆర్–మైండ్స్ (ICMR-MINDS) జాతీయ ఆరోగ్య పరిశోధన ప్రాధాన్యత ప్రాజెక్టు - జాతీయ ఈ-గవర్నెన్స్ అవార్డులు–2026 లో స్వర్ణ పురస్కారాన్ని అందుకుంది.

ఈ అవార్డును కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్ మాట్లాడుతూ, సంక్లిష్ట ప్రజారోగ్య సమస్యలకు డేటా ఆధారిత, విస్తృత స్థాయిలో అమలు చేయగల సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఐసీఎంఆర్ ముందంజలో కొనసాగుతుందని తెలిపారు. భాగస్వామ్య సంస్థలు, రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థలతో సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తూ, దేశ ప్రజలకు అందుబాటు ధరల్లో, ప్రమాణీకరించిన, నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించేందుకు ఐసీఎంఆర్ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

.......NSD

## JITENDRA SINGH-BMS DELEGATION

ప్రభుత్వ ఉద్యోగ సంఘాలతో నిరంతర సంప్రదింపులు నిర్వహించడం వల్ల పరిపాలన మరింత బలోపేతం అవుతుందని, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన సమస్యలను సకాలంలో పరిష్కరించడానికి దోహదపడుతుందని కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

ఈరోజు భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్), దాని అనుబంధ ఉద్యోగుల సంఘాల ప్రతినిధి బృందంతో మంత్రి సమావేశమయ్యారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, పరిపాలనా సంస్కరణలకు సంబంధించిన పలు అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను సంస్థాగత చర్చల ద్వారా ప్రభుత్వ దృష్టికి

తీసుకురావడంలో ఉద్యోగుల సంఘాలు పోషిస్తున్న నిర్మాణాత్మక పాత్రను డాక్టర్ జితేంద్ర సింగ్ అభినందించారు.

.......NSD

కిరణ్ రిజిజు

ఈ నెల 20వ తేదీ నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై, ఆగస్టు 13వ తేదీ వరకు కొనసాగుతాయని, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని, దీంతో జూలై 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను నిర్వహించేందుకు మార్గం సుగమమైందని ఆయన అన్నారు.

.......NSD

**REV MANDAVIYA-CYCLING**

సైక్లింగ్ వల్ల గుండె, శరీరం, మనస్సు ఆరోగ్యంగా ఉంటాయని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో నిర్వహించిన 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమం 80వ సంచికలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ మంత్రి ... నగరాల్లో కాలుష్యం, ట్రాఫిక్ రద్దీ సమస్యలకు కూడా సైక్లింగ్ ఒక సమర్థవంతమైన పరిష్కారమని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక గురువు శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిది వేల మందికి పైగా ప్రజలు కమ్యూనిటీ రన్, సైకిల్ ర్యాలీలో పాల్గొనడంతో పాటు జుంబా, యోగా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రజలు ప్రతిరోజూ కనీసం ఒక గంటపాటు మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉండి, ఆ సమయాన్ని వ్యాయామం, క్రీడలు వంటి శారీరక కార్యకలాపాలకు కేటాయించాలని మంత్రి పిలుపునిచ్చారు. తద్వారా మెరుగైన ఆరోగ్యం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

బైట్ .......

.......NSD

**మహిళల టీ20**

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ ఈరోజు జరుగుతుంది. లండన్‌లోని ప్రతిష్ఠాత్మక లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్**లో** ఇంగ్లాండ్ జట్టు - ఆస్ట్రేలియాతో తలపడతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభం అవుతుంది. ప్రపంచకప్ విజేతను నిర్ణయించే ఈ ఫైనల్ మ్యాచ్‌పై క్రీడాభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

.......NSD

**EVE. WIMBLEDON TENNIS**

వింబుల్డన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లు ఈరోజు ఉత్కంఠగా కొనసాగుతున్నాయి. పురుషుల సింగిల్స్‌లో సెర్బియాకు చెందిన నోవాక్ జొకోవిచ్ - రష్యాకు చెందిన రోమన్ సఫియుల్లిన్**తో** తలపడతారు. అలాగే టాప్ సీడ్ ఇటలీ ఆటగాడు - జానిక్ సినర్ - జపాన్‌కు చెందిన - షింటారో మొచిజుకితో పోటీపడతారు. ఇతర మ్యాచ్‌లలో పోలాండ్‌కు చెందిన హుబర్ట్ హుర్కాచ్ - జర్మనీ ఆటగాడు జాన్-లెనార్డ్ తో కెనడాకు చెందిన ఫెలిక్స్ ఆగర్ - స్పెయిన్ ఆటగాడు – డెవిడోవిచ్ తో ప్రీ-క్వార్టర్ ఫైనల్‌లో తలపడతారు. మహిళల సింగిల్స్‌లో చెక్ రిపబ్లిక్‌కు చెందిన కరోలినా ముచోవా - బార్బోరా క్రెజికోవా**తో**, టాప్ సీడ్ ఆర్యనా సబలెంకా - జపాన్‌కు చెందిన నవోమి ఓసాకా తో తలపడతారు.

.......NSD

**EVE. FIFA WORLD CUP**

ఫుట్‌బాల్ ప్రపంచ కప్‌లో ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు ఉత్కంఠగా కొనసాగుతున్నాయి. భారత కాలమానం ప్రకారం ఈరోజు అర్ధరాత్రి ఒంటి గంట 30 నిమిషాలకు న్యూజెర్సీలో జరిగే మ్యాచ్‌లో బ్రెజిల్ - నార్వేతో తలపడుతుంది. అలాగే మరో ప్రీ-క్వార్టర్ ఫైనల్‌లో రేపు ఉదయం 5 గంటల 30 నిమిషాలకు మెక్సికో లో జరిగే మ్యాచ్ లో ఇంగ్లాండ్ – మెక్సికో తో ఆడుతుంది.

.......NSD

**SANJIO DP-I 05.07.2026**

**FUR REV SHIVRAJ CHOUHAN-VB GRAM G**

Union Minister of Rural Development Shivraj Singh Chouhan has expressed happiness that Viksit Bharat - Guarantee for Rozgar and Ajeevika Mission (Gramin), VB-G RAM G Act, 2025 has successfully come into force on the 1st of this month. **The Minister today released the first installment (Mother Sanction) of over** 25 thousand crore rupees to the states under the Mission through video conferencing. **Mr Chouhan also reviewed the implementation of VB-G-RAM-G with Rural Development Ministers of all States and Union Territories. He said that the first installment released today is aimed at ensuring that States have adequate funds so that wages can be paid within 15 days.** The Minister said that VB-G RAM G Act has successfully transitioned from Mahatma Gandhi National Rural Employment Guarantee Scheme. He said that the implementation of MG NREGA took over three years, while the VB-G RAM G was implemented across the country in only in a day. Mr Chouhan said that under this Act over 7.5 lakh crore rupees will be invested in 2.86 lakh Panchayats in the next five years to accelerate the vision of Viksit Bharat. **Reviewing the initial progress, the Minister said that work has started in a large number of Gram Panchayats during the first week and employment has been provided to lakhs of rural workers. He said that wage rates under VB-G-RAM-G have been increased by around 10 per cent on average. He added, no state in the country will now have a wage rate below three hundred rupees per day. Mr Chouhan assured that there will be no shortage of funds for the effective implementation of VB-G-RAM-G. Emphasising transparency and accountability, the Minister said that Face Authentication, Geo-tagging and other technological measures must be implemented in full. He said there is no place for any irregularity or fraud in the scheme and that the Government is committed to ensuring transparency, credibility and the creation of quality assets.**

**BYTE-SHIVRAJ SINGH CHOUHAN**

**<<https://x.com/OfficeofSSC/status/2073631176921960491?s**

**=20>>**

**<><>ANUPAM/RISHU/1330**

**SANJIO::KAVITA DP-II 05.07.2026**
**PM-JAKARTA**

Prime Minister Narendra Modi's visit to Indonesia, beginning tomorrow, will give impetus to the existing relationship between both the countries and will also open up new areas of cooperation. In an interview to Akashvani in Jakarta today Mr. Sandeep Chakravarty, Indian Ambassador to Indonesia said that during Prime Minister Narendra Modi's visit to Indonesia from 6 to 8th of July, there will be several new areas of cooperation that will open up between India and Indonesia and intensification in the relationships and greater economic engagement between these two large countries will be visible.

Mr Chakravarty said as there are no negative issues between the two countries. He said as India and Indonesia do not have any disputes or divergence of views, both nations are now looking for greater strategic cooperation to work towards Viksit Bharat and Golden Indonesia. He said both countries are trying to find synergy between Indian requirements and Indonesian economic policies.

Speaking on the comprehensive strategic partnership Mr Chakravarty said this partnership has several pillars. One of them, of course, is defense and security. Apart from that there are greater economic content in the relationship. He said the trade is more than 30 billion dollars and we are looking at improving our trade figures. He said we are looking at greater investments not only from India into Indonesia but also from Indonesia to India. Being a maritime neighbors we are looking at connectivity, we are looking at capacity building.

Speaking on the sectors that are likely to be benefitted after this visit the ambassador said defense and security, investments, economic integration, infrastructure development, some port development, greater connectivity, pharmaceuticals, healthcare, capacity building, educational exchanges will definitely have a positive impact.

Mr Chakravarty informed that agreements and MOUs will be signed right from maritime security to space cooperation to science and technology.

Replying to a question on strengthening Indo Pacific region the

Ambassador said India and Indonesia are the two major powers in the Indo-Pacific region and greater cooperation between India and Indonesia will ensure that the sea lanes of communication are open. In this context he said that Malacca Straits carries a very significant amount of world trade and full support will be provided to Indonesia to make sure that the Malacca straits remain open and do not have the same fate as Hormuz straits.

**<> SANDIPON DASGUPTA/ JAKARTA, INDONESIA/ MAIL/1234**

**SANJIO EP-I 05.07.2026**

**ICMR - MINDS - AWARD**

The Indian Council of Medical Research (ICMR)'s flagship initiative, ICMR-MINDS, a National Health Research Priority project wins Gold at National Awards for e-Governance 2026. The award was presented by Union Minister of State for Personnel, Public Grievances and Pensions, Dr. Jitendra Singh.

While addressing the recognition, Director General of ICMR, Dr Rajiv Bahl, said that ICMR will continue to pioneer data-driven, scalable technology interventions to solve complex public health challenges. He said that through ongoing collaboration with participating institutions and state health systems, ICMR remains committed to providing affordable, standardised, and high-quality healthcare platforms for the people of India.

The Ministry of of Health and Family Welfare informed that ICMR-MINDS is an implementation research study on the integration of screening and management of mental and substance use disorders with other non-communicable diseases. Its Clinical Decision Support System enables task-shifting of standardised mental health screening, assessment, follow-up, and routine management from specialists to trained non-specialist frontline healthcare providers, backed by evidence-based digital decision support. The initiative is being implemented across seven states through seven collaborating institutions All India Institute of Medical Sciences, Guwahati, Gujarat Institute of Mental Health, Ahmedabad, AIIMS, New Delhi , St. John's Medical College, Bengaluru, AIIMS, Bhopal, AIIMS, Bhubaneswar, and Postgraduate Institute of Medical Education and Research, Chandigarh.

**<><>NITIKA/ANUPAM/1411**

**SWATI EP-I 05.07.2026**

**REV MANDAVIYA-CYCLING**

Union Youth Affairs and Sports Minister Dr. Mansukh Mandaviya today participated in the 80th edition of the Fit India Sundays on Cycle initiative in New Delhi. **The event was organised in collaboration with the Sri Sathya Sai Seva Organisations to mark the 100th birth anniversary of spiritual leader Sri Sathya Sai Baba.**

**More than nine thousand people took part in the community run and cycle ride, besides participating in Zumba and Yoga sessions. The initiative aims to promote behavioural change and encourage a more physically active lifestyle.**

**Speaking to the media, Dr. Mandaviya said cycling helps keep the heart, body and mind healthy. Highlighting its health benefits, the Ministeralso described cycling as a solution to pollution and traffic congestion in cities. He urged people to spend at least one hour away from mobile screens every day and devote that time to physical activity and sports for better health.**

**BYTE-MANSUKH MANDAVIYA**

**https://x.com/ians_india/status/2073581784361787704?s=20**

**<><>ANUPAM/RISHU/1545 HRS**

**SWATI EP-I 05.07.2026**

**JITENDRA SINGH-BMS DELEGATION**

Minister of state for Personnel, Public Grievances and Pensions Dr Jitendra Singh today met a delegation of Bharatiya Mazdoor Sangh (BMS) and affiliated employees' organisations to discuss a range of issues relating to government employees, pensioners and administrative reforms. Dr. Singh appreciated the constructive role played by employee organizations in bringing service-related issues before the Government through institutional dialogue. The Minister said, regular interaction with stakeholders helps strengthen governance and facilitates timely resolution of issues concerning Government employees and pensioners. The delegation appreciated the Minister for facilitating the Government's employee-centric initiatives, particularly the decision to redeploy nearly 65

thousand erstwhile Ordnance Factory employees into regular Government service.<><><>

**AKSHIT/RISHU/1612 HRS**

**THIS IS AKASHVANI;**
THE NEWS READ BY; **ABHISHEK MUKHOPADYAY.**

**(SIGNATURE TUNE)**

**<><><>**

The Monsoon Session of Parliament will commence from 20th of this month and continue till the 13th of August. Parliamentary Affairs Minister Kiren Rijiju informed that President Droupadi Murmu has approved the proposal of the Government to convene the Monsoon Session of Parliament from 20th July.

**<><><>**

In the ICC Women's T20 World Cup, England will take on Australia in the final at Lord's Cricket Ground in London today. The match will begin 8 pm Indian time.

**<><><>**

In Wimbledon Tennis, round of 16 matches are being played today. Serbia's Novak Djokovic will face Roman Safiullin of Russia, while top seed Jannik Sinner of Italy will take on Japan's Shintaro Mochizuki in Men’s Singles. In other matches, Hubert Hurkacz of Poland will meet Germany's Jan-Lennard Struff, Canada's Felix Auger Aliassime will play Alejandro Davidovich Fokina of Spain in the pre-quarterfinal. In the Women's Singles, Czech Republic's Karolína Muchová will take on compatriot Barbora Krejčíková, top seed Aryna Sabalenka will face Japan's Naomi Osaka.

**<><><>**

**AND THAT IS THE END OF THIS NEWS BULLETIN.**

**(SIGNATURE TUNE)**

**<><><>**

**SWATI EP-II 05.07.2026**

## EVE. FIFA WORLD CUP

In the FIFA World Cup, Brazil will take on Norway in the Round of 16 match in New Jersey at 1.30 AM Indian Time tonight. England will face Mexico in Mexico city in the other pre-quarterfinal at 5.30 AM tomorrow.

This morning, France booked their place in the quarter-finals with a 1-nil victory over Paraguay in the Round of 16 at Philadelphia. French Captain Kylian Mbappé scored the only goal of the match from the penalty spot in the 70th minute after VAR awarded France a spot-kick. In the other pre-quarterfinal, Morocco registered a commanding 3-nil victory over Canada in Houston to book a place in last eight.<><><>

**UK BISWAS/CB/NET/1735 HRS**